ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం 30 | అక్టోబరు, 2025 | పేజీలు :06

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు...

## జలమయమైన రోడ్లు ..
## దెబ్బతిన్న పంటలు

**ప్రజాపక్షం/నర్సంపేట :** ఎడతెరిపి లేకుండా వ ర్షాలు కురుస్తుండడంతో రోడ్లన్ని జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలన్ని నీట మునిగాయి . నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డులోని అయ్యప్పదేవాలయం పక్కన ప్రధాన రహదారిపై నీళ్లు వచ్చి చేరాయి, పట్టణంలోని కోర్టు ఎదుట, ఆ ంధ్రాబ్యాంక్ ఎదుటు, మల్లంపల్లి రోడ్డు, మాధ న్నపేట రోడ్డు, పాకాల్ రోడ్డులో, జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల ఎదుట రోడ్లపైకి నీళ్లు వచ్చాయి. న ర్సంపేట డివి జన్ అన్ని మండలాలలో భారీ వ ర్షాలు కురియడంతో వరి, పత్తి, మొక్కజొన్న పం టలను నేలవాలాయి. దెబ్బతిన్న



పంటలను వ్యవసాయ, హార్టికల్చర్అధికారులతో సర్వేచే యించి రైతులకు నష్టపరిహారం అందించాలని పలువురు కోరుతున్నారు.

# దంచికొట్టిన మొంథా తుఫాన్





## జలమయమైన లోతట్టు ప్రాంతాలు
## పలు చోట్ల ఇళ్లలోకి చేరిన నీరు
## తడిసి ముద్దైన ధాన్యం, పత్తి
## మార్గమద్యలోనే పలు రైళ్లు

**ప్రజాపక్షం/జనగామ :**మొంథా తుఫాన్ బీభత్సాన్ని సృ ష్టి ంచింది. జనగామ జిల్లా వ్యాప్తంగా వాన దంచికొట్టింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు చోట్ల ఇ ళ్లలోకి నీరు చేరడంతో పునరావాస కేంద్రాలకు తరలించా రు. పలు పాఠశాలలను మధ్యాహ్నం వరకే మూసి వే శా రు. వరద ప్రభావంతో ప్రజలు ఇబ్బందులు పడుతుండడ ంతో పలు చోట్ల గోడల్ని కూల్చి నీరు వెళ్లే విధంగా చేశా రు. చిటకోడూరు, కంచనపల్లి, కుందారం రోడ్లను మూసివేశా రు. హైదరాబాద్హన్మకొండ జాతీయ రహదారి రఘునాథ పల్లి వద్ద పెద్ద ఎత్తున నీరు నిలవడంతో జిల్లా కలెక్టర్ రి జ్వాన్ బాష షేక్ పరిశీలించి ఆ నీటిని తరలించే విధంగా ప్రయత్నాలు చేశారు. అదే విధంగా రఘునాథపల్లి మం డ లం కంచనపల్లికి వెళ్లే కల్వట్లు పొంగిపొర్లుతుండడంతో టా క్టర్ అడ్డుగా పెట్టి రాకపోకలు నిలిపివేశారు. ఇక కు ందారం, పాలకర్తి వెళ్లే రోడ్డు పటేల్గూడెం వద్ద వాగు పొ ంగి పొర్లుతుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఇక గానుగుపహాడ్ వాగు పొంగిపొర్లుతుండడంతో అటు ప్ర యాణాలకు ఇబ్బందిగా మారాయి. నర్మెట, తరిగొప్పుల మండలాల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వెల్దంద నుండి రాకపోకలు సాగిస్తున్నారు. ఇలా జిల్లాలో భారీగా వర్షం కురవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**మార్గమధ్యలోనే పాఠశాలలకు సెలవు**

బుధవారం కురిసిన వర్షం కారణంగా అనేక ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఉదయం నుండి వర్షం కురుస్తుండడంతో నీరు చేరే పాఠశాలలకు సెలవు ప్రకటించారు. పాలకుర్తి మండలంలోని రామవరం, కొడకొండ్ల మంవలంలోని ఎక్స లెన్స్ స్కూ, తరిగొప్పుల జిల్లా పరిషత్, జనగామ పట్టణం లోని ధర్మకంచె మండల పరిషత్, మండలంలోని ఎర్రకుంట తండా, చిటకోడూరు పాఠశా లలకు జిల్లా కలెక్టర్ మద్యాహ్నామే సెలవు ప్రకటించారు.

**కళ్లాల్లోనే తడిసి ముద్దైన ధాన్యం**

జనగామ జిల్లాలో పెద్దఎత్తునధాన్యం తడిసి ముద్దైం ది. కల్లాల్లోనే తడవడం రైతుల కష్టానికి ఫలితం లేకుండా పోయింది. ఖరీఫ్ ధాన్యం దిగు బడి కావడంతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొంథా ప్రభావం ఆంధ్రా ప్రాంతంలోనే ఎక్కువగా ఉంటుందనడంతో రైతులు ముందు జాగ్రత్తలు తీసుకో లేదు. బుధవారం ఒక్కసారిగా వర్షం ప్రారంభమై ఎడతె రపి లేకుండా కురుస్తుండడంతో ధాన్యం తడిసి ముద్దైంది. జనగామ వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని ధాన్యం సైతం పూర్తిగా తడిసి నీటిలో తేలియా డింది. ఇక పత్తి సైతం చేనుపైనే తడిముద్దైంది. మొంథా తుఫాన్ రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చిందనే చెప్పాలి.

**పలు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిసిపి**

జనగామలో భారీగా వర్షం కురవడంతో జనగామ జిల్లా క లెక్టర్ రిజ్వాన్ బాష షేక్, జాయింట్ కలెక్టర్ పింకేష్కుమా ర్, డిసిపి రాజమహేంద్రనాయక్లు పలు ప్రాంతాలను పరి శీలించారు. రఘునాథపల్లి వద్ద హైవే రోడ్డుపై నీరు నిలవ డంతో పరిశీలించి నీరు బయటకు వెల్లే విధంగా చేయాల ని పోలీస్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అదే వి ధ ంగా పలు చోట్ల కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని, రోడ్లను పరిశీలి ం చి ముందు జాగ్రత్తలపై అధికారులను అప్రమత్తం చే శా రు. జాయింట్ కలెక్టర్ పింకేష్కుమార్ జనగామలోని ధ ర్మ కంచె పాఠశాలను పరిశీలించారు. స్టేషన్ఘనపూర్ ము న్సి పాల్టిలోని వార్డు 15,16 ఎస్సీ కాలనీలో ఇళ్లలోకి నీరు చే రుతుందని తెలపడంతో వెంటనే జెసిబి సహాయంతో వరద నీటిని బయటకు పంపే విధంగా గోడను కూల్చాలరు. ఇలా అప్రమత్తమైన అధికారులు ఎక్కడా ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.

**ప్రజలు జాగ్రత్తగా ఉండాలి : కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్**

వర్ష తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ప్రజలకు సూచించారు. ఎట్టి పరిస్థితిలోనూ ఎవరు బయటరు రావొ ద్దని సూచించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి రిజర్వాయర్, చెరువు, వాగుల ప్రభావాలను తెలుసు కొని ప్రజల్ని అప్రమత్తం చేయాలన్నారు. రెవెన్యూ, పోలీస్ సిబ్బంది రోడ్లు, కల్వర్టులను పరిశీలిస్తూ ప్రజల్ని అప్ర మత్తం చేయాలన్నారు. కలెక్టరేట్లో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని ఎలాంటి ఇబ్బందులు వచ్చినా సమాచారం ఇవ్వాలన్నారు. లోలెవల్ కాజ్వేల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మున్సిపా ల్టీలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవా లని శిథిలాల ఇళ్లలో ఉండరాదని, వైద్య సిబ్బంది సైతం అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికారులు ఎవరు రెండు రోజుల పాటు సెలవులు తీసుకోవద్దని, ఇరిగేషన్ అధికా రులు చెరువులు నిండితే తెగకుండా జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. రహాదారుల వద్ద అలర్ట్గా ఉండి వర్షం నీరు నిలువకుండా చూడాలన్నారు.

# తుఫాన్ ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్
## డాక్టర్ సత్య శారద



**ప్రజాపక్షం/వరంగల్ :** వాతావరన శాఖ జిల్లా కు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో. క్షేత్ర స్థాయి లో అధికారులు అప్రమత్తం గా ఉంటూ రైతులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలె క్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.బుధవారం ఉదయం కలెక్టరేట్ నుండి కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదనవు కలెక్టర్, జిల్లా, మండల స్థాయి అధికారులు, తహసిల్దార్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలోని అన్ని మండలాల్లో పరిస్థితులను సమీక్షించి సమ ర్ధవంతంగా నిర్వహణకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల రైతు లకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డి ఆర్డీ ఓ సంబందిత శాఖల అధికారులు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.*వర్షాల కారణంగా అత్యవసర సహా యార్థం ప్రజల కొరకు వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ 1800 425 3424 టోల్ ఫ్రీ నెంబర్ కు 9154252936 మొబైల్ నంబర్ కు అదేవిధంగా వరంగల్ పట్టణానికి సంబంధించి జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయం లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ 1800 425 1980 టోల్ ఫ్రీ నెంబర్ కు 9701999676 నెంబర్లకు సంప్రదించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా మండల అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ముఖ్యంగా తాసిల్దా రులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో తిరు గుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. తహసిల్దార్లు, ఎంపీడీవోలు తమ మండల పరిధిలోని లు గ్రామాలు జల మాయమయ్యే ప్రాంతాల్లో ఎటువంటి ఆటం కాలు కలగకుండా పర్యవేక్షిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఉధృతంగా ప్రవ హించే వాగుల వద్ద సంకేత బోర్డులు పెట్టాల న్నారు. అధికారులు 24 గంటలు అందుబా టులో ఉండి సేవలందించాలని కోరారు. వర్షా లకు లోతట్టు ప్రాంతాలు జలమయ్యే అవకాశం ఉంటుందని, కావున రోడ్డు రవాణా విద్యుత్ సరఫరా లో అంతారం ఏర్పడి ప్రజలు ఇబ్బం దులు పడకుండా రెవెన్యూ, విద్యుత్, రోడ్ల భవనాల శాఖ అధికారులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు.వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేప ట్టాలని,మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ, పంచాయితీ శాఖల ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేస్తూ ఎప్పటికప్పుడు క్లోరి నేషన్ చేపట్టాలన్నారు.నీటిపారుదల శాఖ అధికారులు వారి వారి పరిధి లోని చెరువులను నిత్యం పర్యవేక్షిస్తూ ఏదైనా అత్యవసర మరమ్మతులు ఉన్నచో యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా అధికారులు కార్యస్థానంలో ఉంటూ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. పారిశుద్ధ్య ఆరోగ్య సమస్యల పరంగా అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలన్నారు. ఏమైనా అత్యవసర పరిస్థితులు ఉంటే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, వైద్య ఆరోగ్య, ఇరిగేషన్, పంచాయతీ , అగ్నిమాపక ,బల్దియా, కుడా, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు తహసిల్దారులు ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

## స్టేషన్ ఘనపూర్
## ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్ :**భారీ వర్షాల నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని , ముంపు ప్రాంతాల్లో దాన్యాన్ని దగ్గరలోని సురక్షిత ప్రాంతాలకు తీసుకువెళ్లాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు. రానున్న రెండు, మూడు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ప్రధానంగా వర్షం సమయంలో చెట్ల కింద, పాడైన భవ నాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదన్నారు. అలాగే వ్యవసాయ పను లకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్థంభాలు, ట్రాన్సాఫార్మర్స్, ముట్టుకోరాదని కోరారు. వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్ద కు వెళ్ళవద్దని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు వెళ్లాలని సూచించారు. రైతులు పంటలను తడవకుండా తగిన జాగ్రత్తలు తీసు కోవాలని, ముంపు ప్రాంతాలు, వరద ప్రాంతాల్లో ఉన్న దాన్యాన్ని సురక్షిత ప్రాంతా లకు తీసుకు వెళ్లాలని సూచించారు.భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అందుబా టులో ఉంటూ ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ విభాగాలు, రక్షణ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9052308621కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# పంట నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

### వరంగల్,హనుమకొండ జనగామ, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన ఎంపి కడియం కావ్య

### లోతట్టు ప్రాంత వాసులను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** మొంథా తుపాను ప్రభావంతో వరంగల్, హనుమకొండ, జనగామ, భూపాలపల్లి జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజల భద్రతపై అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సూచించారు.జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, మున్సిపల్, పంచాయతీరాజ్, రోడ్డు భద్రత తదితర శాఖల అధికారులతో ఎంపీ డాక్టర్ కావ్య టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీ



డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరే ప్రమాదం ఉన్న గ్రామాలు, కాలనీల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, చెరువులు, వంతెనల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి అని ఎంపీ సూచించారు. రైతుల పంటలకు నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, భారీ వర్షాల నేపథ్యంలో ఎవరూ చేపలు పట్టడానికి, నీటి ప్రవాహాల వైపు వెళ్లరాదని ఎంపీ ప్రజలను హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లవద్దని, అత్యవసర సహాయార్థం అధికారులు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్లకు సంప్రదించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని సహాయక బృందాలను సిద్ధం చేయాలని, అవసరమైన ఆహారపదార్థాలు, వైద్య సాయం, ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని కలెక్టర్లకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో వర్షాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మొం థ తుఫాన్ ప్రభావంతో జనగా మ, మహబూబాబాద్, వరంగ ల్ జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యం లో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సంబంధిత జిల్లాల కలెక్టర్‌లతో ఫోన్ ద్వారా మాట్లాడి అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామాలలో వర్షాలు తీవ్రంగా కురుస్తుండడంతో ప్రజల భద్రతపై తక్షణ చర్యలు తీసుకోవాలని లోతట్టు ప్రాంతాలు, చెరువులు, వాగులు, డ్రెయిన్లు నిండిపోవడంతో ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రజలు అవసరం అయితే తప్ప ఎవరు బయటకు రావొద్దని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. వర్షాల సమయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తికి నల్ల శ్రీరామ్‌పరామర్శ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని మన్‌పహాడ్ గ్రామశాఖ కాంగ్రెస్ అద్యక్షుడు జోగు యాకన్న తండ్రి యాదగిరి అనారోగ్యానికి గురై జిల్లా కేంద్రంలోని శ్రీసాయికృష్ణ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ బుధవారం ఆయనను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి వెంట నల్లకుంట గ్రామపార్టీ అధ్యక్షుడు బానోతు శ్రీనివాస్, నాయకులు భాస్కర్, కిరణ్, తదితరులున్నారు.

## వరద ఉధృతికి పంట పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

**ప్రజాపక్షం/రాయపర్తి:** మొంథా తుఫా న్ ప్రభావంతో మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో మండలంలోని వాగులు, వంకలు ఉధృ తంగా ప్రవ హిస్తున్నాయి. రాయ పర్తి మండ లంలోని కొత్తూరు గ్రామ శివారు కొత్తూరు. .బంధనపల్లి గ్రామాల మధ్య ఉన్న కల్వర్టులో వరద ఉధృతికి కారు పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. వర్షం కారణంగా ప్రభుత్వం పాఠశాలలకు మధ్యా హ్నం సెలవు ప్రకటించడంతో పాఠశాల ఉపాధ్యా యులు కారులో వరంగల్‌కు బయలుదేరారు. మార్గమ ధ్యలో కారు వరద ఉధృతికి పంట పొలాల్లోకి వెళ్లింది. ప్రమాద సమయంలో కారులో ఐదుగురు



ఉపాధ్యాయులు ఉన్నారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరుగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం తెలుసుకున్న గ్రామస్థులు కారును ట్రాక్టర్ సాయంతో బయటకు లాగారు.

## వర్షానికి కూలిన చెట్టు .. ట్రాఫిక్‌కు అంతరాయం

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఉదయం నుంచి భారీగా కురుస్తున్న వర్షం కారణంగా కోల్కొండ, పాలకుర్తి రోడ్డుపై భారీ వర్షం కూలడంతో దేవరుప్పుల ఎస్ఐ సృజన్‌కుమార్ వెంటనే స్పందించి జెసిబి సహాయంతో చెట్టును తొలగించడం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా చేయడం జరిగింది.

## అదుపుతప్పి డివైడర్ పైకి ఎక్కిన కారు



### తృటిలో తప్పిన ప్రమాదం... కారులో ఉన్నవారు సురక్షితం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మొంథా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండల కేంద్రంలోని వరంగల్‌హైధరాబాద్ జాతీయ రహదారితోపాటు సర్వీస్ రోడ్డుపై ఆర్వీస్ కాంప్లెక్స్ వద్ద వర్షపు నీరు భారీగా నిలిచిఓయింది. దీంతో హైధరాబాద్ నుండి వరంగల్ వైపు వేగంగా వెళ్తున్న కారు అదుపు తప్పి డివైడర్ పక్కన ఉన్న ఇనుప కంచెను ఢీ కొట్టి డివైడర్ పైకి ఎక్కిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. కారు డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల పెను ప్రమాదం తప్పింది. కారులో ప్రయాణిస్తున్న వారు సురక్షితంగా బయటపడ్డారు.

ఇంతకుముందు కూడా పలు మారు భారీ వర్షాలు కురిసినపుడు అటు జాతీయ రహదారిపై, ఇటు సర్వీస్ రోడ్డుపై భారీగా వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటనలు సంభవించినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు జాతీయ రహదారిపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**జాతీయ రహదారిని పరిశీలించిన కలెక్టర్...**

రఘునాథపల్లిలో జాతీయ రహదారిపై వర్షపు నీరు నిలవడం వల్ల వాహనదారులతో పాటు ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారన్న సమాచారం తెలుసుకున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ బుధవారం సందర్శించి రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిని పరిశీలించారు. వర్షపు నీటిని తొలగించి ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత గురించి సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ డి నరేష్, పంచాయితి కార్యదర్శి బాలకిషన్ కలెక్టర్‌కు వివరించి సత్వరమే శాశ్వత పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. దీంతో సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## ఆరోగ్య సమస్యల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/కమలాపూర్:**భారీ వర్షాల దృష్ట్యా ఆస్తమా పేషెంట్లు, ఇతర జబ్బులు కలవారు నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగా ఉండాలని కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నరేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైద్యం పట్ల సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సిద్దంగా ఉన్నారని, ఆరోగ్య సమస్యల పట్ల ప్రజలు ఎవరు నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. ఈ సమయంలో ఆస్తమా పేషేంట్ చాలా జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఎలాంటి ఇబ్బంది కలిగిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి ని సంప్రదించాలని అన్నారు.

## బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా జోగు ప్రకాశ్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ 18 మందిని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా జోగు ప్రకాశ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుంచు విజేందర్, కోశాధికారిగా మంద సంపత్, గౌరవ అధ్యక్షులుగా తాండ్ర ఆనందం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లాలో భవన, ఇతర నిర్మాణ రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్మికులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తామనారు. జిల్లా ఉపాధ్యక్షులుగా రాజు, వెంకటేష్, మహేష్, సహాయ కార్యదర్శులుగా మల్లేష్ రాజ్, మధు, బిక్షపతి, కమిటి సభ్యులుగా బాబు, యాకస్వామి, సుధాకర్‌బాబు, బిక్షపతి, కిష్టయ్యలు ఎన్నికయ్యారు.

## భారీ వర్షానికి పొంగిపొర్లుతున్న వాగులు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:**భారీవర్షాలకారణంగామండలంలోని వాగులుపొంగిపొర్లుతున్నాయి.చెరువులు,కుంటలునిండుకుండలా కొలుకొండ, చౌడూరు, చిన్నమడూర్, దేవరుప్పుల చెక్‌డ్యామ్‌లు పొంగిపొర్లుతున్నాయి.కోలుకొండపాతబ్రిడ్జిపైనీరుఅధికంగా ప్రవహిస్తుంది.

## చంద్రశేఖర తాపీ మేస్త్రీ యూనియన్ రిజిస్ట్రేషన్ పత్రం అందజేత



**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో బుధవారం ఏఐటీయూసీ అనుబంధమైన చంద్రశేఖర తాపీ మేస్త్ర భవన నిర్మాణ కార్మికుల యూనియన్ కు చెందిన సి403 రిజిస్ట్రేషన్ పత్రాన్ని జయశంకర్ భూపాలపల్లి ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి బండారి లావణ్య చేతుల మీదుగా కాళేశ్వరంలోని చంద్రశేఖర తాపీ మేస్త్ర కార్మిక సంఘం సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంకం రాజబాపు, రేవెల్లి శ్రీనివాస్, లేతకరి శ్రీనివాస్ తదితర యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## కెజిబివిని సందర్శించిన సిపిఐ బృందం

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** మెంథా తుఫాను వరద ముంపుకు గురైన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయం(కెజిబివి)ని బుధవారం సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి, రెడ్డి సిపిఐ బృందం సందర్శించారు. వరద పరిస్థితులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ దృష్టికి తీసుకువెళ్ళి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే ఆదేశాలతో జెడ్పీ సిఇఓ పురుషోత్తం, మున్సిపల్ కమీషనర్, తహసీల్దారు



కెజిబివిని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అజయ్ సారథిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలకు బాలికలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఇక్కడ ఇబ్బంది కలిగితే తక్షణమే పునరావాస కేంద్రానికి తరలించాలని ఎస్ఓ భవానికి చెప్పారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణాకర్, జవాన్ శ్రీనివాస్, పెరుగు కుమార్, మంద శంకర్, తండా శ్రీనాథ్, మాధవి, రమ, మధు, నాగరాజు, సైదులు తదితరులు మరియు కస్తూరిబా టీచర్స్ పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/ఖానాపూర్:**– మొంథా తుఫాన్ తీరం దాటి భారీ నుండి అ తి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుగ్గొండి సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ సాయి రమణ ఒక ప్రకనటలో తెలిపారు. విద్యుత్ స్తంభాలను తాకరాదని, పురాతనమైన ఆవాసాలు ప్ర మాద కరమైన గోడలు ఉంటే సురక్షితమైన ప్రాంతాలు వెళ్ళి ఉంటే మ ంచిదని, వాగులు లోతట్టు ప్రాంతాలకు వెళ్ళకూడదని, అత్యవసరమైతేనే ప్రయాణాలు చేయాలని, లేదంటే ఇంటికే పరిమితమైతే మంచిదన్నారు.



## సినీనటుడు సంజోష్ సేవలు స్ఫూర్తిదాయకం



ప్రజాపక్షం/ములుగు: సినీ నటుడు సంజోష్ స్వంత స్వస్థల ప్రజల కోసం చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని ములుగు జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ అన్నారు. 10 రోజుల పాటు ములుగు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఉచిత కంటి పొర శస్త్ర చికిత్స శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని ములుగు జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ ఐపిఎస్ స్వయంగా సందర్శించి సేవా కార్యక్రమంలో భాగస్వామ్యమైన సినీనటుడు సంజోష్‌ను అభినందించారు. సంజోష్ ఫౌండేషన్, శంకర నేత్రాలయ ఎంఈఎస్‌యూ హైదరాబాద్, విజన్ ఇన్ఫోటెక్ ఫౌండేషన్ ఫౌండర్ రాచపల్లి ఉపేంద్రవారి సహకారంతో ఈ శిబిరం ఏటూరునాగారం మండలంలోని గిరిజన భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ప్రజలు విస్తృతంగా స్పందించగా సుమారు 1000 మంది ఈ శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్నారు. అందులో 168 మంది రోగులకు విజయవంతంగా శస్త్ర చికిత్సలు నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పి మాట్లాడుతూ తన స్వస్థల ప్రజల కోసం సంజోష్ ఇంత విలువైన సేవా కార్యక్రమం చేపట్టడం నిజంగా ప్రశంసనీయమని, ప్రస్తుతం చాలా మంది తమ ఊరిని మరిచిపోతున్న వేళ, సంజోష్ లాంటి యువత తమ ప్రజల కోసం కృషి చేయడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం ఎస్పి శంకర నేత్రాలయ వైద్యులను శాలువాలతో సత్కరించి ఆశా వర్కర్లకు రూ.15వేల చెక్కును సంజోష్, రాచపల్లి ఉపేంద్ర చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి శివం ఉపాధ్యాయ ఐపిఎస్, ఎస్‌బిఐ ఇన్‌స్పెక్టర్ శంకర్; సిఐ ఏటూరునాగారం అనుముల శ్రీనివాస్, ఏటూరునాగారం ఎస్ఐ రాజ్ కుమార్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాఘవపట్నం గ్రామంలో ప్రతి రోడ్డుకు సిసి రోడ్డు మంజూరు



ప్రజాపక్షం/గోవిందరావుపేట:రాఘవపట్నం గ్రామంలో అభివృద్ధి పనులు జోరుగా కొనసాగుతున్నాయి గ్రామంలోని అన్ని రోడ్లు మంజూరు చేయడం ద్వారా ప్రభుత్వం ప్రజలకు సౌకర్యం కల్పించింది ప్రభుత్వం చేపట్టిన ముఖ్య పథకాలలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాఘవపట్నం గ్రామంలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం గర్వకారణంగా మారింది ఈ పథకం కింద ఇళ్ల నిర్మాణ పనులు శరవేగంగా .రుగుతున్నాయి లబ్ధిదారులకు విడతల వారీగా నిధులు ప్రభుత్వం నేరుగా జమ చేస్తూ సహకారం అందిస్తోంది అదే విధంగా గ్రామంలో ఉన్న బ్రిడ్జి పునురుద్ధరణ కోసం సుమారు 7 కోట్ల రూపాయల నిధులను టెండర్ ద్వారా మంజూరు చేశారు గ్రామంలోని ప్రతి అభివృద్ధి పనికి నేను అండగా ఉంటానని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు ఈ సందర్భంగా గ్రామం తరపున కోరం రామ్మోహన్ మంత్రి సీతక్కకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ సందర్భంగా సైకిల్ ర్యాలీ



ప్రజాపక్షం/వరంగల్‌క్రైమ్: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సైకిల్ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తో పాటు, యువత, విద్యార్థులు,చిన్నారులు, వృద్ధులు,పోలీసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్‌తో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ తో పాటు చాహత్ బాజ్ పాయి, ఎన్.డి.పి సి.ఎల్ సి యం డి వరుణ్ రెడ్డి, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ పాల్గొన్న ఈ ర్యాలీ కి అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్ పచ్చా జెండా ఊపి ఈ సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి అంబేద్కర్ సెంటర్, ఆదాలత్ సెంటర్, హన్మకొండ కలెక్టర్ కార్యాలయం నుండి తిరిగి ఇదే మార్గం నుండి నక్కలగుట్ట మీదగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్నారు. ఈ ర్యాలీ వరంగల్ పోలీస్ కమిషనర్ సైకిలింగ్ రైడర్స్‌తో కల్సి పోలీస్ అమర వీరులకు జోహార్లు నినాదాలు చేస్తు రైడర్స్ ను ఉత్సహపర్చారు. అనంతరం ఈ సైకిల్ ర్యాలీ పాల్గొన్న సైకిల్ రైడర్లకు పోలీస్ అధికారుల చేతుల మీదుగా సర్టిఫికేట్లను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి రోజు సైకిలింగ్ చేయడం ద్వారా మరింత ఆరోగ్యంగా వుండటంతో పాటు, రోజంతా ఉత్సాహంగా తమ విధుల్లో రాణించవచ్చని, ప్రతి ఒక్కరు సైకిలింగ్ కోసం కొద్ది సమయాన్ని కేటాయించడం ద్వారా ఆరోగ్య సమస్యలు దూరం కావచ్చని, అలాగే పోలీస్ అమరవీరులను స్మరిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పోలీస్ అమరవీరుల కుటుంబాలతో పాటు, పోలీసుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్, ఎన్.డి.పి సి.ఎల్ సి యం డి మాట్లాడుతూ నిత్యం సైకిలింగ్ చేయడం మన ఆరోగ్యాన్ని పరి రక్షించుకోవచ్చని,సైకిలింగ్ చేయడం రోజు వారి అలవాటుగా మార్చు కోవాలని తెలిపారు.ఈ ర్యాలీలో అదనపు డిసిపి లు, శ్రీనివాస్, ప్రభాకర్, బాలస్వామి, ఏ ఎస్పీ శుభం, ఏసిపిలు జితేందర్ రెడ్డి, నర్సింహా రావు, అనంతయ్య, నాగయ్య, సత్యనారాయణ, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఏ.జె పెడల్స్ యాజమాన్యం, ట్రిసిటి సైకిల్ రైడర్స్, పబ్లిక్ గార్డెన్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నిట్ కళాశాల విద్యార్థులతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి జీవితంలో ఇంటర్ విద్య కీలకం



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హన్మకొండ నయూమ్ నగర్ బ్లీస్ కన్వెన్షన్ హాల్ నందు కోటా రాజస్థాన్ మోషన్ జూనియర్ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇంటర్ విద్య చాలా కీలకమైనది అని, ఇక్కడ ఏ విద్యార్థి అయ్యితే క్రమశిక్షణ తో కష్టపడి తమ లక్ష్యాన్ని ఎంచుకొని చదువుతారో ఆ విద్యార్థి జీవితంలో కచ్చితంగా సక్సెస్ అవుతారని అన్నారు. మోషన్ కాలేజీ మొదటి బ్యాచ్ లో మెడిసిన్, ఐఐటీ సాధించిన ఐదుగురు విద్యార్థులను ఘనంగా సత్కరించి, మెమంటో తో పాటు ప్రతి ఒక్కరికి ప్రోత్సాహంగా రూ. 5000 రూపాయలు కాలేజీ యాజమాన్యం అందివ్వడం జరిగింది. గతంలో వరంగల్ నుండి చాలా మంది విద్యార్థులు ఐఐటీ, మెడికల్ సీట్లు సాధించుట కోసం హైదరాబాద్ లోని కార్పొరేట్ కాలేజీ లో అడ్మిషన్స్ తీసుకొని వారు, ఇప్పుడు దేశంలోనే ఐఐటీ, నీట్ కోచింగ్ కోసం అగ్రగామి సంస్థ అయిన మోషన్ రాజస్థాన్ కోటా బ్రాంచ్ హన్మకొండలో స్థాపించడం జరిగిందని అన్నారు. ఇప్పుడు వరంగల్ లోని విద్యార్థులు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థుల చేసే డాన్సులకు అందరు కేరింతల కొట్టారు, విద్యార్థుల చేసే సంస్కృత కార్యక్రమంలు అందరినీ అలరించారాయి. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, ప్రిన్సిపాల్ ముత్యాల సురేష్, కోటా అధ్యాపకులు అనుజ్ కపూర్, ప్రదీప్ పాఠక్, సురేందర్ సాహు, మిథున్, ఇంటర్ అధ్యాపకులు శ్రీనివాస్ రెడ్డి, లాండిగ రమేష్, కాలేజీ స్టాఫ్ తాళ్లపెల్లి రమేష్, మండల రాజు, లక్ష్మణ్, శనిగరపు సుమన్, రచ్చ కుమార్, అరుణ, మౌనిక, కడారి అనిల్,మధు, వెంకటేష్ పాల్గొన్నారు.

## నాణ్యతతో కూడిన పనులు చేపట్టి పూర్తి చేయాలి



ప్రజాపక్షం/ములుగు:వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరగనున్న మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన, నాణ్యతతో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ కెవిఎస్ శ్రీనివాసరాజు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఆర్అండ్‌బి ఈఎన్సీ మోహన్‌నాయక్‌తో కలిసి ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ కెవిఎస్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రాంగణం పనులు, పలుచోట్ల చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. గుత్తేదారులు సమయానికి అన్ని పనులను పూర్తి చేయాలని, ఆయా పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యత లోపించకుండా జాగ్రత్త పడాలని సూచించారు. మేడారం అమ్మవాళ్ళని దర్శించుకోవడానికి వస్తున్న భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పనులు చేపట్టాలని, ప్రస్తుతం చేస్తున్న పనులు శాశ్వతంగా నిలిచిపోయేలా ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వెంకటేష్, ఆర్అండ్‌బి, పిఆర్, ఎలక్ట్రిసిటి ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్, ఎండోమెంట్ అధికారులు, పూజారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తేజస్వీని జూనియర్ కాలేజీలో షీ టీం అవగాహన సదస్సు



ప్రజాపక్షం/భూపాలపల్లి: జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు, భూపాలపల్లి షీ టీం, భరోసా సిబ్బంది సంయుక్తంగా తేజస్వినీ జూనియర్ కాలేజీలో విద్యార్థినుల కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, మహిళలు, విద్యార్థులు ఒంటరిగా ప్రయాణించే సమయంలో ఏవైనా సమస్యలు ఎదురైతే మౌనంగా ఉండకుండా వెంటనే షీ టీంను సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల పట్ల నమ్మకాన్ని ప్రదర్శించవద్దని సూచించారు. అదే విధంగా మానవ అక్రమ రవాణా, మహిళా భద్రత, సైబర్ నేరాలు, పోక్సో చట్టం, మరియు సైబర్ సెక్యూరిటీ సేవలపై అవగాహన కల్పించారు. ఎటువంటి ఆపద ఎదురైనా 1930 టోల్ ఫ్రీ నంబర్ లేదా షీ టీం వాట్సాప్ నంబర్ 8712658162 ద్వారా సమాచారం ఇవ్వాలని కోరారు.విద్యార్థులు చదువుతో పాటు ఆత్మరక్షణ నైపుణ్యాలు నేర్చుకోవడం అవసరం అని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దేవేంద్ర, కానిస్టేబుల్ ఇర్ఫాన్, శ్రీనివాస్, మరియు భరోసా టీం భూపాలపల్లి సభ్యులు పాల్గొన్నారు.

## చెట్టు విరిగి పడి వాహన దారుడు మృతి



ప్రజాపక్షం/మరిపెడ:మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తానం చెర్ల గ్రామానికి చెందిన లక్ష్మీ నారాయణ(58)మొంతా తుఫాన్ ప్రభావంతో వీస్తున్న ఈ దురు గాలులకు చెట్టు విరిగిపడి మృతి చెందాడు. బుధవారం ఉదయం నుండి వర్షం వస్తుండటంతో సుమారు ఒకటిన్నర వర్షం తగ్గిన తర్వాత సూర్యాపేట జిల్లా చందుపట్ల బైక్ పై వెళ్తుండగా అనుకోకుండా రోడ్డు ప్రక్కన ఉన్న వేపచెట్టు అతనిపై పడటంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య కుమార్తె (20) కుమారుడు (22)ఉన్నారు.

## ప్రజలకు పస్రా పోలీస్ విజ్ఞప్తి

ప్రజాపక్షం/గోవిందరావుపేట: మండల కేంద్రంలో మొంథా తుఫాన్ తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే మన ప్రాంతంలో చెరువులు కుంటలు నిండి ఉన్నాయి కాబట్టి చెరువులు కుంటలు మత్తడి పోసే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు మత్తడి వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని అలాగే రోడ్డుపై వెళ్ళేటప్పుడు గుంతలు గమనించాలని ఎస్ఐ కమలాకర్ తెలిపారు అలాగే ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని మీ రక్షణ మా బాధ్యత అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి ఫోన్ చేయండి లేదా పస్రా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712670086 పస్రా ఎస్ఐ నెంబర్ 8712670085 కు ఫోన్ చేయవచ్చని తెలిపారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా జలీల్ ఏకగ్రీవం

ప్రజాపక్షం/గజ్వేల్:తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం వర్గల్ మండల శాఖ ఎన్నికలు బుధవారం స్వర్గల్ మండల కేంద్రంలో జరిగాయి. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రారెడ్డి నేతృత్వంలో ఈ ఎన్నికలు జరగగా, మండల శాఖ అధ్యక్షులుగా జలీల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షుడిగా నూక లింగమూర్తి, మహిళా విభాగం ఉపాధ్యక్షులుగా స్వయంప్రభ, ప్రధాన కార్యదర్శిగా దశరథం, కోశాధికారిగా గోపాల్, అసోసియేట్ అధ్యక్షులుగా పాండరీ, జాయింట్ సెక్రటరీగా అల్లావుద్దీన్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జయప్రకాష్, పబ్ సెక్రటరీగా శంకరమ్మ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పెండింగులో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## ఏనుమాముల మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవులు

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు పడుతున్నందున ప్రభుత్వ జిల్లా అధికారుల ఆదేశాల ప్రకారం ఈనెల 30, 31 సెలవులు ప్రకటించినందున సాధారణ సెలవులు నవంబరు 1, 2 మొత్తం నాలుగు రోజుల పాటు ఏనుమాముల మార్కెట్‌లో క్రయ విక్రయాలు బంద్ చేస్తున్నట్లు వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు తెలిపారు. తిరిగి మార్కెట్ క్రయ విక్రయాలు నవంబరు 3న వ్యాపార లావాదేవీలు యదావిధిగా నిర్వహించబడు తుందని తెలిపారు. కావున రైతులు, ఛాంబర్ సభ్యులు గమనించాలని కోరారు.

## బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/జనగామ :బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జనగామ జిల్లా నూతన కమిటి ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షులుగా జోగు ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా సుంచు విజేందర్ ఎన్ని కయ్యారు. వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు సమక్షంలో కమిటి ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా ప్రకాష్, విజేందర్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో బిల్డింగ్, అదర్ కన్స్ట్రక్షన్ కార్మికులు సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. సిఎస్‌సిని సవరించాలని, కార్మికులకు ఇచ్చే ప్రమాద భీమాను పెంచాలని డిమాండ్ చేశారు.

## నెక్కొండ మండలంలో వర్షం బీభత్సం



ప్రజా పక్షం/నెక్కొండ: మొంథా తుఫాన్ ప్రభావంతో నెక్కొండ మండల లో విస్తతంగా వర్షాలు కురుస్తున్నాయి. నాగారం గ్రామంలోని ఎస్సీ కా లనీ జల దిగ్బంధంలో చిక్కుకొని వర్షపు నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇ బ్బందులు పడుతున్నారు. గుండ్ర పల్లి రోడ్డులో పెద్ద చెట్టు విద్యుత్ తీగలపై కూలడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఎడతెరిపి లే కుండా వర్షం కురుస్తుండటంతో చెట్లను తొలగించే పనులు ఆలస్యమవుతున్నాయి. స్థానికులు, అధికారులు వెంటనే చర్యలు తీసుకొని ప్రజలకు సా యం అందించాలని కోరుతున్నారు. మండల వ్యాప్తంగా వాగులు, వంతెన లు ఉప్పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ వేముల రాజ్‌కుమార్, ఎంపిడిఒ యాసం లావణ్య, ఎస్ఐ మహే ందర్ సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలంతా అప్రమత్తం గా ఉండాలన్నారు. వాగులు, చెరువులు దాటవద్దన్నారు. వెంకటాపురం తో పనపల్లి, సీతారాంపురం, పనికర, చంద్రుగొండ, గుండ్ర పల్లి, పెద్దకొర్పోలు గ్రామాలను అధికారులు సందర్శించారు. తుఫాన్ కారణంగా పత్తి, మొ క్కజొన్న,వరిపంటలను నీటిలో తడిసి నష్టపోయినట్లు రైతులు వాపోతున్నా రు

# ఆస్తుల కన్నా....సేవా గుణం మిన్న

### ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్



ప్రజాపక్షం/ఖిలా వరంగల్:మనిషికి ఎన్ని ఆస్తి పాస్తులు న్నాయన్నది ముఖ్యం కాదని, సేవాగుణాన్ని మించిన ఐశ్వర్యం ఏదీ లేదని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తౌటం రోహిత్ అన్నారు. శ్రీ నాగసాయి చంద్ర హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నాగూరి చంద్రమోహన్, కోర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని ప్రభుత్వ భవిత కేంద్రం లోని దివ్యాంగ విద్యార్థులకు బుధవారం ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్, నోట్‌బుక్కులు, బ్యాగులు, వాటర్ బాటిళ్లతో పాటు చదువుకోవడాని అవసరమయ్యే ఇతర వస్తువులు అందించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పరకాల ఎంఈఓ ఎస్ రమాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరార్థులకు ఆపన్న హస్తం అందిస్తూ మేమున్నా మంటూ ముందుకు సాగుతున్న నాగసాయి చంద్ర హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులను అభినందించారు. తోటి మనిషికి సాయం చేయడంలో ఎంతో తృప్తి ఉంటుందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. దివ్యాంగ విద్యార్థులు అధైర్యపడొద్దని, చదువును ఇష్టపడితే మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ బి సుదర్శన్ రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎంలు మధు, సురేందర్, పిఆర్‌పిలు ఎడ్డె రమేష్ బాబు, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# ఖిలా వరంగల్‌లో తహసీల్దారు ఇక్బాల్ పర్యటన

### వర్షంలో ప్రజల బాగోగులపై ఆరా




ప్రజాపక్షం/ఖిలా వరంగల్:ఖిలా వరంగల్ మండల తహసీల్దారు ఇక్బాల్ కుండపోత వర్షంలో బుధవారం లోతట్టు ప్రాంతాల్లో పర్యటించారు. వరద ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో సమస్యలను స్వయంగా పరిశీలించి ప్రజలతో మాట్లాడి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితులు ఉన్నప్పుడే బయటకు రావాలని సూచించిన ఇక్బాల్, ప్రభుత్వం, అధికారులు ప్రజలకు అండగా ఉన్నారని తెలిపారు. వాగులు, చెరువులు, లోతట్టు ప్రాతాలను పరిశీలిస్తూ సిబ్బందికి తగిన సూచనలు అందించారు. ఈ పర్యటనలో ఆర్ఐ కీర్తన్, జూనియర్ అసిస్టెంట్లు వంశీ, శివ, జిపిఓ సుభాష్ పాల్గొని ప్రజలకు అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు చేపట్టారు.

# ఉద్యానశాఖ తరపున అమలవుతున్న పథకాల వేగం పెంచాలి

### ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని పూర్తి చేయాలి

### హార్టికల్చర్ అధికారి సునీల్ కుమార్



ప్రజాపక్షం/భూపాలపల్లి :జిల్లాలో ఉద్యాన శాఖ తరపున అమలవుతున్న వివిధ పథకాల ప్రయోజనాలు, భౌతిక లక్ష్యాలు, రైతులకు చేరే మద్దతు, అలాగే శాఖల సమన్వయం ద్వారా అమలులో వేగం పెరగాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ.సునీల్ కుమార్ సూచించారు. ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం ఉద్యాన, వ్యవసాయ, సహకార శాఖల సంయుక్త ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ.సునీల్‌కుమార్, జిల్లా సహకార అధికారి వాలియా నాయక్, జిల్లా వ్యవసాయాధికారి బాబీ బాపురావు పాల్గొన్నారు. ఉద్యాన శాఖ అధికారి ఏ.సునీల్‌కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో ఉద్యాన శాఖ తరపున అమలవుతున్న వివిధ పథకాల ప్రయోజనాలు, భౌతిక లక్ష్యాలు, రైతులకు చేరే మద్దతు, అలాగే శాఖల సమన్వయం ద్వారా అమలులో వేగం పెరగాలని సూచించారు. జిల్లా కోఆపరేటివ్ అధికారి వాలియా నాయక్ మాట్లాడుతూ, ప్రతి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఏసీఎస్ నిర్దేశించిన విధంగా 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని, మండలాల వారీగా రైతుల అవగాహన సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారులు పథకాల లక్ష్యాలు, రాయితీలు, ప్రయోజనాలు, రైతులకు అందే లబ్ది గురించి ప్రజెంటేషన్ రూపంలో వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు, సహకార సంఘాల సీఈఓలు, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లీవ్‌పామ్, ఆయిల్ పామ్ నర్సరీలను సందర్శించిన అధికారులు

ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలోని లీవ్ పామ్ రిసోర్సెస్ మరియు ఉద్యాన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆయిల్ పామ్ నర్సరీలో ఈ రోజు ఆయిల్ పామ్ మొలకెత్తిన విత్తనాల నాటింపు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ మరియు జిల్లా ఉద్యాన అధికారి ప్రతాప్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉప సంచాలకులు వినయ్ విన్సెంట్, రామాయం పేట డివిజన్ ఉప సంచాలకులు రాజ్ నారాయణ, టెక్నికల్ వ్యవసాయ అధికారులు వందన, నాగ మాధురి, నిజాంపేట్ వ్యవసాయ అధికారి సోమలింగం, ఉద్యాన అధికారి రచన, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు. అలాగే లీవ్ పామ్ రిసోర్సెస్ కంపెనీ తరపున డైరెక్టర్ రంగనాయకులు, మేనేజర్ కృష్ణ రావు, నర్సరీ మేనేజర్ ప్రశాంత్, ప్లాంటేషన్ అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్ మరియు కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ మాట్లాడుతూ, మెదక్ జిల్లాకు చెందిన రైతులు ఆయిల్ పామ్ పంటపై ఆసక్తి చూపడం ఆనందదాయకమని తెలిపారు. రైతులు వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు. ఆయిల్ పామ్ పంట తక్కువ నీటి వినియోగంతో అధిక లాభాలను ఇవ్వగలదని తెలిపారు. మెదక్ జిల్లాలో ఈ పంట విస్తరణకు కావలసిన నాణ్యమైన మొక్కలను స్థానిక స్థాయిలో పెంచడమే ఈ నర్సరీ లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా ఉద్యాన అధికారి ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ, చెల్మెడ గ్రామంలోని 40 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ నర్సరీ ద్వారా మెదక్ జిల్లాకు 4 లక్షల నాణ్యమైన మొక్కలను అందించడానికి లక్ష్యంగా ప్రణాళిక రూపొందించబడిందని తెలిపారు. ఆయిల్ పామ్ పంట ద్వారా ప్రభుత్వ లక్ష్యమైన వంట నూనె ఉత్పత్తి స్వావలంబన సాధనలో రైతులు కీలక పాత్ర పోషించగలరని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మరియు కంపెనీ ప్రతినిధులు నర్సరీ ప్రాంతాన్ని సందర్శించి మొలకెత్తిన విత్తనాల పెంపక విధానాలను పరిశీలించారు.

## ఎంపిడిఒ ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల పరిధిలోని నగరం తండా, రాంపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమును ఎంపిడిఓ రాజిరెడ్డి పరిశీలించడం జరిగింది. నిర్మాణాల ను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపిఓ నర్సింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరిఫ్ హుస్సేన్, చంద్రహాస్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారికి జైలు శిక్ష



ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట పోలీస్ వారి విజ్ఞప్తి నిజాంపేట మండల పరిధిలో గల వాహనదారులు ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే ఎంతటి వారినైనా సరే వారి పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి వాహనం సీజ్ చేసి కోర్ట్ లో ఫైన్ కట్టిన అనంతరం లేదా జైలు శిక్ష అనంతరం వాహనం ఇవ్వబడును. కావున ఎవ్వరు కూడా మద్యం సేవించి డ్రైవింగ్ చేయకండి ఎస్సై రాజేష్ తెలిపారు.

## రైతుల సమక్షంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల పరిధిలోని బుచ్చి రాజు పల్లి గ్రామంలో బుధవారం రోజున గ్రామ రైతులు నాయకుల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ మేరకు బచ్చురాజుపల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం పిఏసిఎస్ సెక్రటరీ దుర్గా రెడ్డి గ్రామ పెద్దలు శ్రీనివాస్ చంద్రశేఖర్, రాజు అంజయ్య, లింగం నరేందర్ శ్రీనివాస్ మహేష్ రామచెంద్రం ప్రశాంత్ గౌడ్ యాదగిరి, మల్లేశం ప్రభాకర్ సురేష్ విట్టల్ వికాస్ తరుణ్ రమేష్ అంజగౌడ్ వస్తం బీరయ్య సైదులు తదితరులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఒక్క సెంటర్ వల్ల ఇబ్బంది అవుతున్నందున పిఏసిఎస్ కొనుగోలు సెంటర్ కావాలని ఎంపి రఘునందన్ రావు అడగగానే దానికి సంబంధించిన అధికారులతో మాట్లాడి కొనుగోలు సెంటర్ ని ఇవ్వడం వల్ల గ్రామ ప్రజలు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## తాళిబొట్టు, మట్టెలు అందించిన దాత



ప్రజాపక్షం/గజ్వేల్:పేదింటి అమ్మాయి వివాహానికి తాళిబొట్టు, మట్టెలు, పెళ్లి దుస్తులు అందించిన సంఘటన గౌరారంలో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన ఈరబోయిన సుజాత కుటుంబం పేదరికం అనుభవిస్తోంది. అయితే వారి కుమార్తె శృతి వివాహం నిశ్చయం కాగా, బుధవారం దాత ఎల్మంటి మహిపాల్ రెడ్డి తన స్నేహితులతో కలిసి పుస్తె మట్టెలు, పెళ్లి బట్టలు ఆ కుటుంబానికి బహూకరించారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలుపగా, ఈ కార్యక్రమంలో నారెడ్డి మహిపాల్ రెడ్డి, జయపాల్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, నగరం కనకరాజు, భోంరెడ్డి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంతాన మల్లికార్జున క్షేత్రంలో కార్తీక వైభవం







**ప్రజాపక్షం/గజ్వేల్:** మర్పడగ శ్రీ సంతాన మల్లికార్జున క్షేత్రంలో బుధవారం కార్తీక వైభవం సంతరించుకుంది. ఈ పర్వదినాలను పురస్కరించుకొని ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ హరినాథ శర్మ ఆధ్వర్యంలో తీర్చిదిద్దిన స్వర్ణ కిరీటాన్ని కంచి పీఠాధిపతి జగద్గురువు, శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ అమ్మవారు విజయదుర్గ మాతకు అలంకరింపజేశారు. మొదటగా కంచి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి క్షేత్రంలో ప్రత్యేక పూజలు, హోమాధి కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ గురు మధనానంద పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి, వర్గల్ క్షేత్ర వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి తదితరులు ఈ కార్యక్రమాల్లో పాల్గొనగా, శ్రీ స్వామి వారు భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. భారతీయ సంస్కృతిలో కార్తీకమాసానికి అత్యంత ప్రాముఖ్యత ఉండగా, శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన మాసమని స్పష్టం చేశారు. ముఖ్యంగా కార్తీక వెలుగులు అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించనుండగా, స్వామివారిని అర్చిస్తే అనంతమైన పుణ్య ఫలాలు దక్కుతాయని పేర్కొన్నారు. కాగా భగవన్నామస్మరణతో ఆధ్యాత్మిక చింతన, మానసిక ప్రశాంతత దక్కి అంతా మంచే జరుగుతుందని, లోక కళ్యాణార్థం చేపట్టిన ఈ మహత్కార్యం సత్ఫలితాలిస్తుందని, సఫలీకృతం అవుతుందని అన్నారు. ఈ ఉత్సవానికి విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు, మహా ప్రసాదం అందజేశారు.

# సంచార జాతుల కళలు, కళాకారులను కాపాడుకుందాం

## సామాజిక సమరసతా వేదిక

## రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరేష్ బాబు




**ప్రజాపక్షం/గజ్వేల్ :** అంతరించిపోతున్న సంస్కృతి, సాంప్రదాయాలు, కళలు కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరేష్ బాబు పేర్కొన్నారు. బుధవారం సంచార జాతుల కళా ప్రదర్శన కళాకారులు (వీరభద్రియులను) గజ్వేల్ పట్టణంలో సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో సంచార జాతుల ప్రదర్శనలు అంతరించి కళాకారుల పొట్ట గడపడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సనాతన, పూర్వకాలంలో సంచార జాతుల ప్రదర్శనలకు ఎంతో ప్రాముఖ్యత ఉండేదని, ఆదరణ లభించేదని స్పష్టం చేశారు. అయితే సంచారజాతుల ప్రదర్శనలో సాంస్కృతిక విలువలు ఉట్టిపడేవని, దేశ చరిత్రలో వారికి గౌరవప్రదమైన స్థానం ఉండేదని గుర్తు చేశారు.జాతుల కళా నైపుణ్యంతో దేశం, వారి కుటుంబాల ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాగా, సమాజానికి చక్కటి సందేశం, సంకేతం అందేదని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు ముందుకు వచ్చి కాపాడుకుంటూ ప్రోత్సహించాలని, కళలు, కళాకారుల నైపుణ్య పెంపొందించుకునేందుకు సహాయ సహకారాలు అందించాలని వివరించారు.

# పరభాష కంటే మాతృభాషే ముద్దు




**ప్రజాఫక్షం/పటాన్‌చెరు :** పరభాష కంటే మాతృభాషే ముద్దు అని గీతం జాతీయ సదుస్సు ప్రారంబోత్సవంలో వేగా కన్వేయర్స్ ఎండి శ్రీనివాస్ గరిమిళ్ల అన్నారు. స్థానిక భాషలలో ఆవిష్కరణ ,శాస్త్రీయ ప్రసంగాన్ని ప్రొత్సాహించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని మాతృభాషలో వ్యక్తికరించే ఆలోచనలు తరుచుగా లోతైన అర్థాన్ని సృజనాత్మకతను కలిగి ఉంటాయని వేగా కన్వేయర్స్ అండ్ ఆటోమేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గరిమెళ్ల అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాదులో నిర్వహిస్తున్న మూడు రోజుల ద్విభాష జాతీ య సదుస్సు ఫ్రాంటియర్ టెక్నాటజీల పరివర్తన పరివర్తన ప్రభావం పునరుత్పాదక శక్తి సమీకరణ భూతాపం, ను ఆయన జ్యోతి ప్రజ్వలనతో లాంచనంగా ప్రారంభించారు. అఖిల భారత సాంకేతిక విద్య మండలి భారతీయ భాషాభివృద్ధి పోషణకు మద్దతు పథకం సౌజన్యంతో దీనిని ఏర్పాటు చేయనున్నారు. గీతంలోని సివిల్, మెకానికల ఇంజనీరింగ్ విభాగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సులో జాతీయ విద్యా విధానం దార్శనికతకు అనుగుణంగా కృత్రిమ మేదస్సు ఐనోటి బిగ్ డేటా అనలిటిక్స్ వంటి ప్రధాన సాంకేతికతలపై తెలుగులో చర్చలు జరుగుతున్నాయి. సభను ఉద్దేశించి శ్రీనివాస్ గరిమెళ్ల ప్రసంగిస్తూ మనం ఆంగ్లంలో మాత్రమే కలలు కనకూడదు ,ఆవిష్కరణలు చేయకూడదు. అని హితబోద చేసారు. ఆంగ్లంపై ఆదారపడకుండా అబివృద్ధి చెందిన పలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు భారతీయ శాస్త్ర వేత్తలను పేర్లను ఆయన ఉటంకించారు. ఆవిష్కరణలను పెంపోదించడానికి తెలుగు ఆలోచించి వ్యక్తపరచాలని విద్యార్థులు, పరిశోదదకులను ఆయన పోత్సహించారు. పునరుత్పాదక ఇందన రంగంలో భారత దేశం యొక్క పురోగతిని గరిమెళ్ల ప్రదానం ప్రస్తావిస్తూ దేశం యొక్క పునరుత్పాదక ఇందన సామర్థ్యం 2030 నాటికి ప్రస్తుత 180200 నుంచి 500 మెగవాట్లకు చేరుకుంటుందని వాహనాలన్ని 2040 నాటికి స్థిరమైన శక్తితో పనిచేస్తాయని అంచనా వేశారు. ఈ సదస్సులో ప్రముఖ వక్తలు పలువురు కీలకోపన్యాసాలు చేస్తుండగా పలువురు ఔత్సిహిక పరిశోదన స్కాలర్లు పరిశోదనా పత్రాలను సమర్పిస్తున్నారు.

# ఘనంగా వైద్య నారాయణ ధన్వంతరి జయంతి



**ప్రజాఫక్షం/హత్నూర :** దౌల్తాబాద్ పట్టణంలో నాయి బ్రాహ్మణులు వైద్య నారాయణ ధన్వంతరి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులతో కలిసి మండల అద్యక్షుడు వీరేశం, ధన్వంతరి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వీరేశం మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల మూల పురుషుడు వైద్య నారాయణ ధన్వంతరి ఆయనే నాయి బ్రాహ్మణులకు ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హత్నూర మండల నాయి బ్రహ్మణ సంఘం కార్యవర్గ సభ్యులు కోణం పేట రాములు, రోయ్యపల్లి లక్ష్మ ణ్ మల్లేశం, భాను ప్రసాద్ మధుర వెంకటేష్ ,అనిల్, రమేష్, నర్సింలు ,లక్ష్మ ణ్ వీరస్వామి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు సీఆర్ నాయకుడు మృతి

## పెడరేషన్ సంతాపం



**ప్రజాఫక్షం/పటాన్‌చెరు :** సీనియర్ జర్నలిస్టు సిఆర్ నాయుడు బుదవారం ఉదయం హైదరాబాద్‌లో మృతి చెందారు. ఆయన వయస్సు 82 సంవత్సరాలు, ఆయనకు భార్య జాన్సీలక్ష్మి కూతరు హిమబిందు ఉన్నారు. పత్రికా రంగంలో ఐదు దశాబ్దాలు పాటు పనిచేసిన ఆయన అందరికి సీఆర్ నాయకుడుగా సుపరిచితులు యాబై ఏళ్ల పాటు ఆయన యూఎస్ఐ ఈ నాడు ఉదయం ,వార్త, తదితర ప్రధాన తెలుగు పత్రికల్లో పని చేశారు. ఆ తరువాత అనేక చిన్న ,మద్య తరహా పత్రికల్లో కూడా పని చేశారు. కొంతకాలంగా ఆయన ఆరోగ్య సమస్యలతో బాదపడుతున్నారు. కొద్ది రోజులు ఆసుపత్రిలో చికిత్స పొందారు. బుదవారం ఉదయం తొమ్మిది గంటల సమయలో ఇంట్లో తుది శ్వాస విడిచారు. అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యుల తెలిపారు.

## సీఆర్ నాయుడు మృతికి ఫెడరేషన్ సంతాపం:

సీనియర్ జర్నలిస్టు సి. రంగయ్య నాయుడు మరణం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అద్యక్షుడు ప్రధాన కార్యదర్శి బి, బసవపున్నయ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రంగయ్య నాయుడు మృతికి ఆయన సంతాపం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఐదు దశాబ్దాలుగా పత్రికా రంగంలో ఆయన అందించిన అక్షర సేవలు మరువలేనివని పేర్కొంటూ నివాళు లర్పించారు.

# 'సంగారెడ్డి ,సధాశివపేట, మున్సిపాలిటీలకు రూ. 37.40 కోట్లు మంజూరు

## తూర్పు నిర్మలా జగ్గారెడ్డి లు

**ప్రజాఫక్షం/సంగారెడ్డి :** టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల ,మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అభ్యర్థనకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే స్పందిచారు. తాము ప్రాతినిధ్యం వహిస్తున్న సంగారెడ్డి సెగ్మెంట్ పరిధిలోని సంగారెడ్డి, సదాశివపేట, మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు అందించాలని ఇటీవలే నిర్మల జగ్గారెడ్డి లు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి చెప్పారు. వీరి వినతితో ముఖ్యమంత్రి ఆదేశాలతో ప్రభుత్వం రెండు మున్సిపాలిటీలకు రూ. 37.40 కోట్లు మంజూరు చేసింది. మంజూరైన నిధులతో త్వరలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు జగ్గారెడ్డి చెబుతున్నారు. అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవల్మెంట్ ఫండ్ కింద ఈ నిధులు విడుదల కాగా మున్సిపాలిటీలో పలు పనులు చేపట్టనున్నారు.

## సదాశివపేట మున్సిపాలిటీలో....

సీసీ రోడ్లు డ్రైన్ నిర్మాణం ఊబ చెరువు సుందరీకరణకు రూ. 1.5 కోట్లు, గాంధీ చౌక్ సుందరీకరణకు రూ. 50 లక్షలు అయ్యప్ప టెంపుల్ నుంచి పీఎస్ఎంఎల్ వరకు సెంట్రల్ మీడియం సెంట్రల్ లైటింగ్ కోసం రూ. 1.6 కోట్లు వినియోగించనున్నారు. అలాగే డబుల్ బెడ్ రూం పరిసరాల్లో కనీస సౌకర్యాలకు రూ. 50లక్షలు ,మున్సిపాలిటీ పరిధిలో హై మాస్ట్ లైటింగ్ కోసం రూ. 30 లక్షలు, గురు నగర్ కాలనీ లో పార్క్ డెవల్మెంట్ కోసం రూ. 50 లక్షలు వెచ్చించనున్నారని జగ్గారెడ్డి తెలిపారు.

## సంగారెడ్డి మున్సిపాలిటీలో...

విలీన గ్రామల్లో సీసీ రోడ్లకు రూ. 2 కోట్లు మున్సిపాలిటీ పరిధిలో ఇంటర్నల్ సీసీ రోడ్లకు రూ. 8.26 కోట్లు వరద నీరు మళ్లింపుకు ప్రత్యేక డెన్ ల నిర్మాణం కోసం రూ. 5.09 కోట్లు పార్క్ ల అభివృద్ధి కోసం రూ. 1.35 కోట్లు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ. 2 కోట్లు వినియోగించనున్నారు. నిధుల విడుదలతో నిర్మలా జగ్గారెడ్డి లు సంతోషం వ్యక్తం చేశారు.



# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

## పటాన్‌చెరు శాసన సభ్యుడు గూడెం మహిపాల్‌రెడ్డి



**ప్రజాఫక్షం/పటాన్‌చెరు :** పటాన్‌చెరు ,గుమ్మడిదల మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీలలో నూతన అభివృద్ధి పనులకు ప్రణాళిక సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని నిర్ధేవించిన గడువు లోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అదికారులకు ఆదేశించారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు, బండ్లగూడ పరిధిలోని దోషం చెరువులోకి మురుగునీరు చేరకుండా చేపడుతున్న ప్రత్యేక పైప్ లైన్ పనుల పురోగతిపై చర్చించారు. క్షేత్ర స్థాయిలో పైపులైన నిర్మాణ పనులు నెమ్మదిగా కొనసాగుతున్నాయని త్వరితగతిన పూర్తిచేసేలా సంబందిత కాంట్రాక్ట్ ఏజెన్సిలను ఆదేశించాలని భిహెచ్ఎంసి ఇరిగేషన్ విభాగ ఈఈ మలేష్ ను ఆదేశించారు. పటాన్‌చెరు సాకి చెరువు రామచంద్రాపురం ,రాయసముద్రం , చెరువుల సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. నిధుల అంశంలో ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకొని రావాలని ఉన్నతాదికారులతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని అధికారులకు సూచించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం, రెవెన్యూ పరిధిలో పాలిటెక్నిక్ కళాశాల యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్, రెసిడెన్షియల్ స్కూల్ భవనాలకు త్వరలోనే భూమి కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయబోతుందని తెలిపారు. భవనాల నిర్మాణాలకు సైతం నిధులు కొరత లేకుండా చూస్తున్నామని తెలిపారు. డిసెంబర్ నుండి సింగూరు డ్యాం మరమ్మతులు చేపడుతున్న సందర్భంగా సంవత్సరం పాటు మంచినీటి పంపిణి ఆపివేయడం జరుగుతుందని సంబందిత అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. సింగూరు ద్వారా పంపిణి జరుగుతున్న గ్రామాలు, పట్టణాలు డివిజన్ల పరిధిలో మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. త్వరలోనే సంబందిత ఉన్నత అధికారులు ప్రజాప్రతినిదులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసే ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఆదేశించారు.అమీన్పూర్ మాజీ జడ్పిటీసీ సుదాకర్‌రెడ్డి, అమీన్పూర్ మాజీ ఎంపిపి దేవానందం ,పటాన్చెరు ఎమార్వో రంగా రావు, పటాన్చెరు ఎంపిడిఓ యాదగిరి ,గుమ్మడిదల ఎంపిడిఓ ఉమాదేవి, తెల్లాపూర్, మున్సిపల్ కమీషనర్ అజయ్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ విజయలక్ష్మి డీఈలు హరీస్ ,శ్రీనివాస్ ఏఈ మౌనిక గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

## జిల్లా కలెక్టర్ పి.ప్రవీణ్య



**ప్రజాఫక్షం/సంగారెడ్డి:** ఉద్యాన ,పట్టు పరిశ్రమ శాఖ పాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆద్వర్యంలో బుదవారం సంగారెడ్డి జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట ఆర్థికంగా లాభదాయకమన్నారు. నీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో ఈ పంట విస్తరణకు రైతులు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ ప్రోత్సాహక పథకాలు రైతులకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. ఉద్యాన శాఖ అధికారులు ప్రతి మండలంలో ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూలమైన భూ భాగాలను గుర్తించాలని రైతులకు తగిన శిక్షణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిఎసిఎస్ సెక్రటరీ లు గ్రామ స్థాయిలో రైతులను చైతన్య పరచడం లో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్బంగా ఉద్యాన శాఖ అధికారి పట్టు పరిశ్రమ అదికారి ,సహకార సంఘాల ప్రతినిధులు ,రైతులు పిఎస్ఎస్ సెక్రటరీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాలో భారీ వర్షం


* వర్షానికి కొట్టుకపోయిన ధాన్యం
* అన్నదాతకు తీరని కష్టం.. నష్టం




**ప్రజాపక్షం/ సిద్దిపేట :** మెంథా తుఫాన్ ప్రభావంతో సిద్దిపేట జిల్లాలో బుధవారం ఉదయం నంపడి ఎడ తేరిపి లేకుండ వర్షం కురుస్తుంది. జిల్లాలో కురిసిన భారీ వర్షం మూలంగా లోతట్టు ప్రాంతాలన్ని జలమలమైనాయి. ఆరుఉ గాలం శ్రమించి అన్నదాతకు ధాన్యం విక్రయించేందుకు యార్డుకు తీసుకవస్తే భారీ వర్షం మూలంగా ధాన్యం రాశులు వర్షానికి కొట్టుకపోయాయి. నోటికాడికి వచ్చిన పంట నీటి పాలుకావటంతో రైతుకు తీరని నష్టాన్ని మిగిల్చించి. సిద్దిపేట జిల్లా కేంద్రంతో పాటు హుస్నాబాద్, కోహెడ. తదితర మార్కెట్ యార్డులతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో భారీ వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షానికి ధాన్యం కుప్పలు వరద ప్రవాహంలో కొట్టుకపోయాయి.

### సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో 212.8 మి.మీ నమోదు

సిద్దిపేట జిల్లాలో అల్పపీడన ప్రభావంతో సిద్దిపేట జిల్లాలోని వివిధ మండలాల్లో బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు భారీ వర్షం కురిసింది. జిల్లా పరిధిలోని హుస్నాబాద్ మండల కేంద్రంలో 212.8 మిమీ వర్షాపాతం నమోదైంది. కట్కూర్ 204.మిమీ, రేబర్తి 174. మిమీ, గండిపల్లిలో 163.మిమీ, దూల్‌మిట్టలో 159.3 మిమీ, ముస్త్యాలలో 148.8 మిమీ, చిట్యాల 147.8 మిమీ, నంగునూర్‌లో 138.8 మిమీ, సముద్రాల 124.9మిమీ, పెద్దకోడూరులో 115.0 మిమీ, రాఘవాపూర్ 111.8 మిమీ, రాఘవాపూర్ 111.9 మిమీ, కొమురవెల్లి 107.మిమీ,ఇ సిద్దిపేట 96.8 మిమీ, కొండపాక 96.8 మిమీ, నారాయణరావుపేట 89. మిమీ, శనిరగం 83 మీమీ,లకుదారం 82.8 మిమీ. బెజ్జంకి 81.9 మిమీ, లకుదారం 82.8 మిమీ, చాట్లపల్లి 81.8 మిమీ, కోహెడ 78.5 మిమీ, మునిగడప 77.3 మిమీ, తిప్పారం 61.5 మిమి, కొడకండ్ల 60.5 , అంగడి కిష్టాపూర్ 52. మీ, రాంపూర్ 45.5 మిమీ, గౌరారం 40.5 మిమీ, ములుగు 37.3 మిమీ, వెంకట్రావ్‌పేట 36.మీ, ములుగు ఎఫ్‌సిఆర్‌ఐ 35.8, మిరుదొడ్డి 33.0మిమీ, బెజగాన్ 29.3మిమీ, హబ్సీపూర్ 27.8మిమీ, గజ్వేల్ 27.3 మిమీ, రామారాం 25.9 మిమీ, బేగంపేట 21.5మిమీ, తుక్కాపూర్ 19.5 మిమీ, పోతారెడ్డిపేట 18.0 మిమీ, దౌల్తాబాద్ 18.5 మిమీ వర్షాపాతం నమోదైంది. తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నదాతలను వేడుకుంటున్నారు.





# సిద్దిపేట జిల్లాలో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించిన కలెక్టర్

## జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల వేగం పెంచాలి




**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లాలో భారీ నుండి అతీ భారీ వర్షాలు కరుస్తున్న దృష్ట్యా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు,రెసిడెన్సియల్ విద్యాసంస్థలకు ఈనెల 30న సెలవు పాటించాలని జిల్లా కలెక్టర్ హైమావతి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు రెసిడెన్సియల్ స్కూల్స్, విద్యాసంస్థలు, ప్రైవేటు విద్యాసంస్థలు ఈ ఆదేశాలను తప్పకుండ పాటించాలని జిల్లా కలెక్టర్ హైమావతి సూచించారు.

### ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ వేగం పెంచాలి : కలెక్టర్

సిద్దిపేట జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్‌పై ఎంపిడిఓలు. ఎంపిఓ. హౌజింగ్ ఎఈ, మున్సిపల్ కమిషనర్లతో జూమ్ మీటింట్ కలెక్టర్ నిర్వహించారు.ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగం పెంచాలన్నారు. మార్కింగ్ చేశాక, బెస్‌మెంట్ లెవేల్ రాని వారి వివరాలను తన వద్దకు తీసుకరావలన్నారు. బెస్‌మెంట్ లేవేల్ పూర్తయ్యాక ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు ఏవి పెండింగ్‌లో ఉంచవద్దన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఏరోజు వారిగా టార్గెట్ ఇచ్చి అప్‌లోడ్ చేసి చర్యలు తీసుకోవాలనన్నారు. పంచాయతీ కార్యదర్శుల పనితీరుమానిటరింగ్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లను వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం, ప్రజలు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, భూపాలపల్లి, మహదేవ్‌పూర్ 1, 2 డివిజన్‌ల ఇరిగేషన్ అధికారులు, వ్యవసాయ శాఖ, జిల్లా వైద్యాధికారి, ఆసుపత్రుల సమన్వయ అధికారి, విద్యుత్, విద్యా, ప్రణాళిక, సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, నదులువాగుల్లో పెరుగుతున్న ప్రవాహాల దృష్ట్యా అత్యవసర చర్యలు, సహాయక చర్యలు, ప్రమాద నివారణ చర్యలపై సూచనలు జారీ చేశారు.జిల్లాలోని వాగులు, వంతెనలు, లోతట్టు ప్రాంతాలు, ప్రమాద సూచన కేంద్రాలపై నిరంతర నిఘా పెట్టాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు, పునరావాస ఏర్పాట్లు చేయాలని సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికలను వెంటనే రైతులకు, ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర సేవల సిబ్బంది 24 7 అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్, రోడ్లు, త్రాగునీరు, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రానున్న రెండు రోజులు మొంథా తుఫాను ప్రభావంతో భారీవర్షాలు కురిసే అవకాశముండడంతో ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్లు శ్రీ అశోక్ కుమార్, శ్రీమతి విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, విద్య, వైద్య, ప్రణాళిక, వ్యవసాయ, సంక్షేమ శాఖల అధికారులు, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖ ఇంజినీర్లు పాల్గొన్నారు.